



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం | 05 | నవంబర్ | 2025 | పేజీలు: 08


# రూ.603 కోట్లతో భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్ట్

## డ్రైనేజీ సమస్యలకు చెక్

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం మొత్తం రూ. 603 కోట్ల వ్యయంతో భారీ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన, నగర ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారమవుతుందని అన్నారు. శుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణ నిర్మాణం దిశగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. నేషనల్ హౌసింగ్ బ్యాంకింగ్: 430.32 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా: రూ. 172.68 కోట్లు ఈ ప్రాజెక్టు క్రింద ఉందని ఆయన చెప్పారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ..మిగతా 2లో



# జయ శ్రీ ఆకృత్యాలు

## నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య యత్నం

### ఆబ్కారి సీఐ "జయశ్రీ" వేధింపులు

### ఆబ్కారి శాఖలో కలకలం





**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆబ్కారి శాఖలో చోటుచేసుకున్న వేధింపుల ఘటన కలకలం రేపుతోంది. శాఖలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్‌పై సీఐ జయశ్రీ గత కొద్దికాలంగా అవమానకరంగా ప్రవర్తించడంతో తీవ్ర మనస్థాపానికి గురై నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యయత్నం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం... కొత్తగూడెం ఆబ్కారి శాఖలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్‌పై సీఐ జయశ్రీ అనవసరంగా దౌర్జన్యంగా ప్రవర్తిస్తూ ప్రతి చిన్న విషయానికీ టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. "నీవెవరు, నీ స్థాయి ఏంటి, నీ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి" అంటూ అవమానకరంగా మాట్లాడి సహోద్యోగుల ముందు హేళన చేసినట్లు సమాచారం. ఆమెతో ఇతర కానిస్టేబుళ్లు మాట్లాడవద్దని, దూరంగా ఉంచాలని సీఐ ..మిగతా 2లో

# చిరకాల ఆకాంక్ష నెరవేరిన వేళ

### మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

### ఉట్కూర్ రైల్వే స్టేషన్ క్రాసింగ్ స్టేషన్ గా అప్‌గ్రేడ్

### మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

### దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి భేటీ

### ఈ ప్రాజెక్టు వల్ల 30 గ్రామాల ప్రజలకు లబ్ధి



**మక్తల్, అక్షిత ప్రతినిధి :** నారాయణపేట జిల్లాలోని ఉట్కూర్ ను క్రాసింగ్ స్టేషన్ గా అప్‌గ్రేడ్ చేయడం స్థానిక ప్రజల చిరకాల ఆకాంక్ష అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం రైల్వే నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవతో మంత్రి వాకిటి శ్రీహరి భేటీ కావడం జరిగింది.ఈ సందర్భంగా ..మిగతా 2లో

# పాఠశాలల పనితీరు మెరుగుపడాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### విద్యాశాఖ పనితీరుపై సమీక్ష



**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో గల ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ..మిగతా 2లో



# అమ్మాయిలకు 18 ఏళ్లు నిండకుండా పెళ్లి చేయొద్దు

### బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని, వాటిని నివారించే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ..మిగతా 2లో

## చిరకాల ఆకాంక్ష నెరవేరిన వేళ

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ - నారాయణపేట - వికారాబాద్ జిల్లా ప్రాంతాలతో పాటు,అనేక గ్రామాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు భూసేకరణ కోసం రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే రూ.438 కోట్లుకేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 122 కి.మీ రైల్వే లైన్ కృష్ణా- మక్తల్- నారాయణపేట-దామర్గిద్ద-బలంపేట-దౌల్తాబాద్-కొడంగల్-పరిగి-వికారాబాద్ అలైన్‌మెంట్ భాగంగా ఉట్కూర్ స్టేషన్లలో ఒకటిగా గుర్తించబడింది. దీనిని క్రాసింగ్ స్టేషన్గా అప్ గ్రేడ్ చేయడం వల్ల స్థానికంగా 30 గ్రామాల ప్రజలు దాదాపుగా 60,000 లకు పైగా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని వీరంతా కూడ జీవనోపాధి కోసం వివిధ నగరాలకు వెళ్లి రావడానికి వీలుగా ఉంటుందని ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని ఉట్కూర్ రైల్వే స్టేషను క్రాసింగ్ స్టేషన్ గా అప్ గ్రేడ్ చేయాలన్నారు.ఈ అంశంపై దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించి అప్ గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జిఎం కోట్ల ఉదయ్ నాథ్,రైల్వే సెక్రటరీ శ్రీనివాస్, ఉట్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యజ్ఞేశ్వర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## జయ శ్రీ ఆకృత్యాలు

**మొదటి పేజీ తరువాయి...**

ఆదేశించిందనట్లు బాధితురాలు తెలిపింది. ఈ వేధింపులను భరించలేక మనస్థాపానికి గురైన ఆ మహిళా కానిస్టేబుల్ శుక్రవారం సాయంత్రం డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్తూ నిద్రమాత్రలు (సిట్రజన్ టాబ్లెట్స్) మింగి ఆత్మహత్యాయత్నం చేసింది. ఇంటికి చేరుకున్న తర్వాత ఆమె ఒక్కసారిగా కుప్పకూలడంతో కుటుంబసభ్యులు భయంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వైద్యుల చికిత్సతో ప్రాణాపాయం తప్పింది. తరువాత స్పృహలోకి వచ్చిన ఆమె కుటుంబసభ్యులకు సీఐ వేధింపుల వివరాలు వెల్లడించడంతో ఈ విషయం బహిరంగమైంది. బాధితురాలి మామయ్య లాలయ్య శనివారం ఉదయం అబ్కారి శాఖ కార్యాలయం వద్దకు వచ్చారు కానీ సీఐ జయశ్రీ ఆ సమయంలో అందుబాటులో లేకపోయిందని తెలుస్తోంది. మీడియా ప్రతినిధులు లాలయ్యను 'ఉన్నతాధికారులకు ఫిర్యాదు ఎందుకు చేయలేదని' అడగగా .."మేము దళిత వర్గానికి చెందిన పేదవాళ్లం. ఫిర్యాదు చేస్తే పైస్థాయి అధికారులు సీఐకి అండగా నిలబడి మాపై కక్షగట్టి హాని చేసే ప్రమాదం ఉందని భయపడ్డాం" అని ఆయన తెలిపారు.

## అమ్మాయిలకు 18 ఏళ్లు నిండకుండా పెళ్లి చేయొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించిన గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని చెప్పారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్యవివాహాలను చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివాహానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలియజేశారు. బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసి అధికారులకు తెలియజేయకపోవడం కూడా తప్పేనని అన్నారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలను కట్టడి చేయడంలో ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్ల పాత్ర కీలకమని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు, గాని చిన్నారుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు. పాలెం గ్రామంలో గత రెండేళ్లుగా ఒక్క బాల్యవివాహం కేసు కూడా నమోదు కాలేదని ఇది అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిలో ఉద్యోగులు ఉంటే వారి ఉద్యోగాలను కోల్పోవడం జరుగుతుందని చెప్పారు. అమ్మాయిలను బాగా చదువుకోనిస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గత సంవత్సరం జిల్లాలోని అత్యుత్తమ మార్కులు కనబరిచిందని అలాంటి అమ్మాయిలను ప్రోత్సహిస్తే పదిమందికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. అలాకాకుండా బాల్యవివాహాలు చేస్తే జీవితంలో ఎత్తుకు ఎదగలేరని, అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డిసిపిఓ రాంబాబు, కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పనితీరు మెరుగుపడాలి

**మొదటి పేజీ తరువాయి...**



రోజున సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం అన్ని మండలాల ఎంఈఓలతో విద్యా శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులకు, నాణ్యతతో కూడిన విద్యను బోధిస్తూ, ఫలితాలు గణనీయంగా మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రత్యేకించి పదవ తరగతిలో ఉత్తీర్ణత మెరుగుపడాలన్నారు. పాఠశాలల్లో మంజూరయ్యే అభివృద్ధి, మరమ్మతు పనులకు సంబంధించిన పూర్తి వివరాలు ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలిసి ఉండాలని అన్నారు. అప్పుడే వారు ఆ పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడగల్గుతారని కలెక్టర్ హిత వు పలికారు.ఏయే పనులకు ఎన్ని నిధులు కేటాయించబడ్డాయి, పనులు చేపట్టాల్సిన ఏజెన్సీ గురించి వివరాలు సేకరించి, పనులు సకాలంలో చేపట్టేలా చొరవ చూపాలన్నారు. ఆయా పాఠశాలల్లో పెండింగ్ లో ఉండిపోయిన పనులను వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా, విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. యూడైస్ లో వివరాలను నమోదు చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ఎఫ్ఆర్ఎస్. పద్ధతిన శాతం అమలు చేయాలని సూచించారు. లైబ్రరీ, కిచెన్,గార్డెన్ వంటి వాటిని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. మిషన్ భగీరథ జలాలు ప్రతి బడికి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సదుపాయం, కంప్యూటర్ల మరమ్మతులు, వంటి అంశాలపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రభుత్వ బడులతో పాటు, అన్ని ప్రైవేట్ పాఠశాలల్లోనూ అందరు విద్యార్థులకు సంబంధించి, అపార్ జెనరేట్ అయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఓపెన్ స్కూల్స్ లో ప్రవేశాలు గణనీయంగా చేపట్టారని, అదే స్ఫూర్తితో పాఠశాలల్లో కూడా పూర్తి స్థాయిలో అడ్మిషన్స్ జరిగేలా కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం తక్కువ మొత్తం ప్రవేశాలు జరిగిన పాఠశాలల్లో, కనీసం వచ్చే విద్యా సంవత్సరంలో లక్ష్యానికి మించి అడ్మిషన్స్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన, భవిత కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ, నాణ్యమైన విద్యా బోధన అందించేలా కృషి చేయాలన్నారు. ఎక్కడైనా లోపాలు నెలకొని ఉంటే, వాటిని సవరించుకుని జిల్లాలోని అన్ని పాఠశాలల నిర్వహణ మెరుగుపడేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఐఈఓ రవికుమార్, డీ.ఈ.ఓ అశోక్, అన్ని మండలాల ఎంఈఓలు, కాంప్లెక్స్ పాఠశాలల హెచ్ఎంలు, తదితరులు, పాల్గొన్నారు.

# రూ.603 కోట్లతో భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్ట్

**మొదటి పేజీ తరువాయి...**



డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా ఈ నిధులు విడుదలయ్యాయని తెలిపారు. త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, పనులు అత్యుత్తమ నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలతో సమన్వయం జరుపుతామని ఆయన చెప్పారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మహబూబ్‌నగర్‌కు ఐఐఐటీ/నిట్ తెచ్చి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చానని, అందులో ఐఐఐటి ఇప్పటికే మహబూబ్‌నగర్‌కు వచ్చిందని, 240 మంది విద్యార్థులతో కళాశాల ప్రారంభం అయిందని గుర్తుచేశారు. ఇప్పుడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కూడా అమలు దిశగా సాగుతుండటం సంతోషకరమని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఇప్పటివరకు సుమారు రూ. 1000 కోట్ల నిధులు మహబూబ్‌నగర్ అభివృద్ధికి తెచ్చామని, కొన్ని పనులు పూర్తికాగా, మరికొన్ని టెండర్/గ్రౌండింగ్ దశలో ఉన్నాయని వివరించారు. 29 ఏళ్ల వయసులోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వదిలి, తెలంగాణ ఉద్యమంలో ప్రజల కోసం పోరాటం చేశానని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని తెలిపారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే తనకు మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. 24 గంటలు నేను ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నామని, అందుకే మహబూబ్ నగర్ కు ఎన్నడూ లేనివిధంగా నిధులు వస్తున్నాయని చెప్పారు. మహబూబ్ నగర్ ప్రజలు నమ్మి నన్ను గెలిపించుకున్నందుకు మహబూబ్‌నగర్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్‌నగర్ ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉంచడమే తన కర్తవ్యం అని, ఏ పార్టీ అని నేను చూడనని రాష్ట్ర ప్రతినిధిగా నేను కేంద్ర ప్రభుత్వంతో అత్యధిక నిధులు తెచ్చేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అందుకే పార్టీలకు అతీతంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో నిధులు తెస్తున్నామని ఆయన చెప్పారు. గతంలో మహబూబ్‌నగర్ అభివృద్ధికి ఈ స్థాయిలో ప్రాజెక్టులు ఎవరైనా తెచ్చినట్లు నిరూపిస్తే చర్చకు సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, సీ జే బెనహర్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముడా నిధులతో అన్న ప్రసాద క్షేత్రం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నగరంలోని న్యూ ప్రేమ్ నగర్, ఇండస్ట్రియల్ ఏరియాలో అయ్యప్ప స్వాముల కోసం అన్నప్రసాద క్షేత్రాన్ని ముడా నిధుల తో నూతనంగా నిర్మించారు. ఎమ్మెల్యే మంగళవారం అయ్యప్ప స్వాములు అన్నప్రసాద క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు. అన్నప్రసాద క్షేత్రాన్ని పరిశీలించి, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్వాహకులతో సమావేశమై అభివృద్ధి అంశాలపై చర్చించారు. భక్తులకు అందించే సేవలను మరింత విస్తరించాలని సూచించారు. అయ్యప్ప భక్తుల సేవలో అన్నప్రసాద క్షేత్రం ఎల్లప్పుడూ నిలవాలని ఆకాంక్షించారు. ఈ అవకాశాన్ని మహబూబ్ నగర్ కు వచ్చే అయ్యప్ప స్వాములు సద్వినియోగం



చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్ గురుస్వామి, నారాయణ గురుస్వామి, గుండా మనోహర్ గురుస్వామి, శశిధర్ రెడ్డి గురుస్వామి, ఇటుకబట్టి శ్రీను గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.





# ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం?

## వర్షంలో పత్తి బస్తాలు, నష్టపోతున్న రైతులు.

## ఈ నష్టాన్ని ప్రభుత్వమే భరించాలంటూ ఉన్న రైతులు

**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్రంలో నాలుగు రోజుల క్రితమే వాతావరణ శాఖ వరుణుడు మళ్లీ విరజిమ్మనున్నట్లు హెచ్చరించినా, ఏనుమాముల మార్కెట్ యార్డు అధికారులు రైతులకు తాటిపత్రిల్లు సమయానికి ఇవ్వకపోవడంతో పత్తి బస్తాలు వర్షానికి తడిసి పోతున్నాయి.రైతులు తమ పత్తిని మార్కెట్‌కి తెచ్చినా, వర్షం కారణంగా బస్తాలు నీటిలో తడిసి పోతున్నాయి.అధికారులు పరిస్థితిని గమనించి ముందుగానే సరిపడ తాటిపత్రిల్లు ఏర్పాటు చేసి ఉంటే ఈ నష్టం తప్పేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెంటనే చర్యలు తీసుకుని తాటిపత్రిల్లు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.ఈ నష్టాన్ని



ప్రభుత్వమే మార్కెటింగ్ శాఖ ద్వారా భరించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. మార్కెట్కు తీసుకు వచ్చిన తర్వాత సరుకులు కాంటా లు వేయకపోవడం వెంట వెంటనే కార్యక్రమాలు పూర్తి చేయకపోవడం వల్ల మార్కెట్లో సరుకులు వానకు తడిసి ఎండకు ఎండి పాడవుతున్నాయని దీని పట్ల ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొని రైతు తెచ్చిన పంటను భద్రపరిచే విధంగా కాంటాలయ్యేవరకు కూడా బాధ్యత వహించాలని మార్కెట్లో వచ్చినాక మార్కెట్ బాధ్యత వహించాలని రైతు సంఘాల నేతలు, ఆరు కాలం కష్టించి ఎండకు వానకు వాతావరణాన్ని కోర్చి మార్కెట్ కు తీసుకు వచ్చినాక ఈ రకమైన నష్టాన్ని రైతులకు కలిగించడం ఎంతవరకు సమంజసం అని రైతులు ఆవేదన చెందుతున్నారు

# డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగు శతజయంతి ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**యాదగిరిగుట్ట అక్షిత న్యూస్:** ఈరోజు యాదగిరిగుట్ట మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యవర్గ సభ్యులు పెరబోయిన పెంటయ్య అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కన్పూర్ లో ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని స్వాతంత్ర ఉద్యమంలో అగ్రబాగాన నిలబడి పోరాటం చేసింది అదేవిధంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని 4వేల కమ్యూనిస్టుల బలిదానం తో 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర అని గుర్తు చేశారు ఈ దేశంలో ఎదుర్కొంటున్న కార్మిక కర్షక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాటాలు చేస్తున్నదని అయన అన్నారు. సిపిఐ (100 సంవత్సరాల) శతజయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహిస్తున్న బహిరంగసబకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, జిల్లా సహాయ



కార్యదర్శి బోలగాని సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, కొల్లూరు రాజయ్య, ఎండి ఇమ్రాన్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ మున్సిపల్ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్ మున్సిపల్ సహాయ కార్యదర్శి పేరబొయిన బంగారి గోరేటి రాములు మహిళా సమాఖ్య మండల కార్యదర్శి ఆరే పుష్ప గీత నువ్వు పని వాళ్ళ సంఘం మండల అధ్యక్షుడు గుండు వెంకటేష్ మద్దూరు భాగ్యమ్మ నాదగానికి కిష్టమ్మ నేరట లక్ష్మి గడ్డం యాదమ్మ బోదాస్ స్వామి చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బేటీ బచావో బేటీ పడావో

## ఆగామోత్కూర్ అంగన్వాడీలో ప్రతిజ్ఞ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ జడ్పీ హై స్కూల్ లో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఒ ఎన్.చంద్రకళ మాట్లాడుతూ కిశోర బాల, బాలికలకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్, అక్రమ దత్తత గురించి వివరించారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ జి. నాగమణి, హెచ్ఎం వినోద్ కుమార్, హైస్కూల్ టీచర్స్ ఎల్.నగేష్, ఎన్.జనార్ధన్ కె.నాగేందర్ రెడ్డి, ఎన్. అనంతరెడ్డి, బ్లాండిన, గురువయ్య, ఆనంద్ కుమార్, అంగన్వాడి టీచర్స్ హేమలత, షాకిరాబాను, కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

## సూపర్ వైజర్ వి.హేమాదేవి




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** బాల్యవివాహ నిరోధక చట్టం ప్రజలే అమలు చేయాలని సూపర్ వైజర్ వి.హేమాదేవి కోరారు. మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాద్గారు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పోక్సో చట్టము, ప్రభుత్వమే చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం, బేటిబచావో బేటి పడావో అంశాలపై కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రతి ఆడపిల్ల ప్రతిక్షణం తనను తాను రక్షించుకునేలా, భేటిబచావో బేటి పడావో అంశాలపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను గురించి తెలిపారు. దాడులు జరగకముందే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం గురించి పిల్లలకు వివరించారు. బాలికలు మంచిగా చదువుకోవాలని తల్లితండ్రులకు నమ్మకాని కలిగించాలని బాల్యవివాహాలు వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. పిల్లలు లేనివారు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలనుకునే వారు ఉన్నట్లయితే గ్రామస్థాయిలో అంగన్వాడి టీచర్ ద్వారా ఐసీడిఎస్ డిపార్ట్ మెంట్ కు సమాచారం ఇవాల్సిన అవసరాన్ని కిషోర బాలికలకు తెలిపారు. ప్రతీ ఆడపిల్ల తనను తాను సంరక్షించుకునేలా అవగాహన కల్పించారు. ట్రాఫికింగ్ గూర్చి, దూషణకు పిల్లలు గురి కావడం గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. కిశోర బాలికలు స్కూల్ డ్రాప్ అవుట్ ఎవరు కావద్దన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కె.భాగ్యలక్ష్మి, జె.లక్ష్మి, కె.సత్యలక్ష్మి, ఎస్కె కిశోర బాలికలు పాఠశాల ఉపాధ్యయులు పాల్గొన్నారు.

# కదిలిన అధికారులు రోడ్డు పనులు స్టార్ట్

## అక్షిత పత్రిక కథనానికి స్పందించి పనులు

## ప్రారంభించిన అధికారులు కాంట్రాక్టర్





**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా నగరంలో గణేష్ నగర్ రహదారి, ఇప్పుడు ఉన్న రోడ్డు ప్రజలకు, వాహనదారులకు, స్థానికులకు ఈ రహదారి చినుకు పడితే చిత్తడిగా, ప్రమాదాల పంటపొలంగా, నరకానికి ప్రతిరూపం గా మారిపోయిందని, అంతేకాకుండా దీని పక్కనే గల గంగా స్థానం మెడికల్ గోదాం పక్కనుండి వెళ్లే ఈ రోడ్డు పగుళ్లతో గుంతలతో నిండిపోయి ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విధంగా తయారైందని, ఎప్పుడు ఎక్కడినుండి ఏ.ప్రమాదం ముంచి వస్తుందోనని, స్థానికులు అసంతృప్తి వెళ్ళగక్కారు. అంతేకాకుండా ఈ రహదారి రోడ్డు గుండా పగిలిన పైపులు, కృంగిపోయిన మట్టి, పూడికలతో నిండిన గుంతలు, మురికి కుపంగా మారడంతో, ఈ రహదారి గుండా వెళ్లే వారు, వాహనదారులు, చిన్నపిల్లలు, వృద్ధులు గుంతలో ఇరుక్కుపోవడం ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు వాపోయారు. డ్రైనేజీ పనుల పేరుతో తవ్విన రోడ్లను కాంట్రాక్టర్ సైతం నిర్లక్ష్యంగా అలాగే వదిలేశారు. అటు అధికారులు,ఇటు కాంట్రాక్టర్ పనుల పట్ల చిత్తశుద్ధి చూపకపోవడంతో మరింత ఈ రహదారి ప్రమాదాలకు నిలయం మారిందని స్థానికులు ఆరోపణలు గుప్పించారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను చేపట్టడం లేదని స్థానిక ఇంజనీరింగ్, పాలకులకు, అధికారులకు, పల్పాలు పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని, ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని స్థానిక ప్రజలు విమర్శలు గుప్పించారు. నిజాంబాద్ జిల్లా నగరంలోని గణేష్ నగర్, గంగస్థాన్ ఫేస్ వన్ లో స్థానిక రోడ్ల ప్రమాదానికి పయనం నరకప్రాయంగా అనే కథనం అక్షిత తెలుగు దినపత్రిక లో ప్రచురితం గత నెల 27న కావడంతో, అధికారులు కథనానికి స్పందించి, నగరంలోని గణేష్ నగర్ లో, గంగస్థాన్ ఫేస్ వన్ లో ఎట్టకేలకు స్థానిక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు, డ్రైనేజీ మరమ్మతు పనులు చేపట్టారు. కాగా పనులు చేపట్టినప్పటికీ, గత పాలనలో మాదిరిగా కాకుండా, నాణ్యతతో కూడిన పనులు చేపట్టి, రహదారి, డ్రైనేజీ పనులు అనతి కాలంలోనే చెడిపోకుండా, ప్రజలకు, వాహనదారులకు, వృద్ధులకు, పిల్లలకు పది కాలాలపాటు నిలిచేలా రహదారి పనులు, డ్రైనేజీ పనులు నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసి సానుభూతి తెలిపిన గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్య నారాయణరావు ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన విషయం విదితమే, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం రోజున హైదరాబాద్ కొకపేట లోని వారి నివాసంలో హరీష్ రావును కలిసి దివంగత తన్నీరు సత్య నారాయణరావు చిత్ర పటానికి పుష్పంజలి ఘటించి హరీష్ రావుకి సానుభూతిని తెలియజేసిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్, ఇతర గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానసిక స్థితి సరిగలేని వృద్దురాలు బయటకు వెళ్లి తిరిగిరాలేదు.

### ఆర్ జి ఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.



**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మతిస్థిమితం సరిగా లేని ఓ వృద్ధు రాలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. సీఐ బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్ర కాలనీ ప్రాంతానికి చెందిన.కిరణ్ దేవి (55) వయస్సు పై పడటంతో గత కొంతకాలంగా మత్తసిమితం సరిగా లేక బాధపడుతుంది. ఇదిలా ఉండగా కిరణ్ దేవి నిన్న సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం స్నేహితులు బంధువులు అన్నిచోట్ల వెతికిన ప్రయోజనం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు కిరణ్ దేవి మానసిక స్థితిగతి సరిగా లేదని ఆమె ఆచూకీ ఎవరైనా తెలిసినవారు ఉంటే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో అన్వేషిస్తున్నారు. కనిపించకుండా పోయిన కిరణ్ దేవి ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే ఆర్జీఐఏ పోలీస్లకు సమాచారం అందించాలని పోలీసులు పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు బహుకరణ



**వలిగొండ/అక్షిత న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామ అంగన్వాడి కేంద్రానికి పులిగిల్ల గ్రామ ఆశా కార్యకర్త తన భర్త కీ.శే వరకంతం రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థం కుర్చీలను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వరకంతం మమత మాట్లాడుతూ తన వంతు సహాయంగా తోచినంతలో ఇటువంటి సహాయాలు చేస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రమేష్, అంగన్వాడి టీచర్ కోమళ్ళ కలమ్మ, ఎం ఎల్ హెచ్పి బాలజ్యోతి, ఏఎన్ఎం సిహెచ్ స్వరూప, కే వరలక్ష్మి, అచ్చమ్మ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆ చెరువు నిండే. ఆఫీసర్లకు సెలవులు వచ్చే నీట మునిగిన ఎంపీడీవో కార్యాలయం

### ముంపునకు గురికానున్న ఆర్డీవో కార్యాలయం

### ఎప్టీఎల్ పరిధిలోనే ప్రభుత్వ కార్యాలయాలు!



**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో** గత కొన్ని రోజులు భారీ వర్షాలు కురుస్తుండడంతో చెరువులు నిండుకుం డలా మారి అలుగు పోస్తున్నాయి. గత కొన్ని సంవ త్సరాల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఊర చెరువు నిండి అలుగు పోయడంతో తహసిల్దార్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు మరికొన్ని ఇల్లు కూడా పూర్తిగా నీట మునిగాయి. అప్పట్లో తహసి ల్దార్ కార్యాలయాన్ని అద్దె ఇంటిలోకి మార్చి అలాగే కొనసాగిస్తున్నారు. తిరిగి ఆర్డీవో, ఎంపీడీవో కార్యా లయాలను నీరు అంతా వెళ్లిపోయాక అదే భవనంలో కొనసాగించారు. తాజాగా పడిన వర్షాలతో చెరువులు పూర్తిగా నండి అలుగులు పోస్తుండడంతో నిన్న సాయంత్రం ఎంపీడీవో కార్యా లయంలోకి భారీగా నీరు చేరింది. ఉదయానికి ఎంపీడీవో కార్యాలయం లోని మొదటి అంతస్తు సగానికి పైగా నీళ్లు రావడంతో వెనకాలే ఉన్న ఆర్డీవో కార్యాలయం కూడా నీట మునిగే ప్రమాదం ఉంది. దీంతో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఫైల్స్ అన్ని మూటగట్టి భద్రపరిచేందుకు చర్యలు చేపట్టారు. ఇవాళ ఉదయం ఆర్డీవో కార్యాలయం ముందు ఉన్న వేపచెట్టు కూలి కార్యాలయ భవనం పై పడి ఉంది. కార్యాలయంలో ఎవరూ లేని సమయంలో చెట్టు కూలడంతో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఎంపీడీవో, ఆర్డీవో కార్యాలయం వెళ్లే దారిని అధికా రులు మూసివేశారు.

**అధికారులకు నిబంధనలు పట్టవా?**

చౌటుప్పల్ లోని ఊర చెరువు ఎఫ్టీఎల్ పరిధి లోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడంతో తరచూ ఈ పరిస్థితి దాపురించిందని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ అధికారులే నిబంధనలు తుంగలో తొక్కి కార్యాలయాలను ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మించడంతో ప్రజలు నిబంధనలు ఎలా పాటిస్తా రనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది..

## జూబిలీహిల్స్ ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌కు అఖండ మద్దతు



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** జూబిలీహిల్స్ ఎన్నికలు పోటాపోటీగా జరుగుతున్న నేపథ్యములో ముస్లిం మైనారిటీలు మూకుమ్మడిగా బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్న విషయం గమనించి తట్టుకోలేక బి.జే.పి బీ–టీమ్ అయిన ఏ.ఐ.ఎ.ఎం.ఐ.ఎం అధినేత కాంగ్రెసుకు హ్యాండిచ్చి బీహార్ వెళ్లడం జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొంది. పండు పండిన హస్తం పార్టీ పెద్ద పెద్ద రాజకీయ నాయకులు, కార్యకర్తలు రోజు రోజుకు పలాయనం పడుతుండగా, మరోవైపు స్థానిక ప్రజలు ముఖ్యంగా హిందూ మహిళలు “అలనాడు సీతమ్మ అగ్నిపరీక్షలో గెలిచినట్లే, జూబిలీహిల్స్ ఎన్నికల అగ్నిపరీక్షలో గెలుపొందేది సునితమ్మే” అని ధృడంగా చెబుతున్నారు. ఇట్టి పరిస్థితుల్లో మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు స్థానికులతో పాటు ఇంటింటికీ తిరిగి, నవంబర్ 11న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయించేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పాలకులకు షాక్ ఇచ్చే మెజారిటీ సాధించాలనే సంకల్పంతో పార్టీ బలగాలు ఏకతాటిపై కదులు తున్నాయి. ఈ కార్యక్రమంలో బూత్ 24 లో జిశాన్, రమేష్, సంపత్, బిలాల్, కమల్, కిరణ్, మణికొండ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సంగం శ్రీకాంత్, భానుచందర్, తిరుపతి, గోపి, సాగర్, దేవి, ముషీరాబాద్ ఆనంద్, కమర్ భాయ్ బూత్ 25 లో మల్లికార్జున్, రవికుమార్, అశోక్ ఫైర్, దస్తగిరి, విఘ్నేష్, ముషీరాబాద్ నుండి ఎస్టీ ప్రేమ్, కిరణ్ కుమార్, మణికొండ జనరల్ సెక్రటరీ గుట్టమీది నరేందర్, షేక్ అరీఫ్, యాలాల కిరణ్, షకీలా రెడ్డి, వాణి రమేశ్ బూత్ 26 లో వాసవి, స్వప్న, అంకమ్మ, రాధిక, పుష్ప, అశోక్, రేఖా, ప్రభు, బొమ్ము ఉపేందర్‌నాథ్ రెడ్డి, షేక్ అరీఫ్ ఖాన్ బూత్ 29 లో వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్, బూత్ 30 లో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కే.సి.ఆర్ అభిమాని ఆప్యయతతో అందించించిన పలహారాన్ని ఆరగించిన అశోక్, యాదవ్ రావు, ఎం.వెంకటయ్య, పరమేష్, రవీందర్, మూర్తి, ఆలస్యం నవీన్ కుమార్, శ్రీధర్ తదితరులు. ఇట్టి సమగ్ర సమన్వయాన్ని సీతారం ధూళిపాళ పర్యవేక్షించగా, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేశారు.

అక్షిత AKSHITHA NATIONAL DAILY People's voice www.aakshitha.com



# పత్తిని ఆరబెట్టుకుని తీసుకురండి

**నిర్ణీత తేమశాతం ఉండేలా చూసుకోవాలి**

**కలెక్టర్ విజయేందిర బోయి**

**జడ్చర్ల, అక్షిత ప్రతినిధి:** పత్తి రైతులు పత్తిని ఆరబెట్టుకుని నిర్ణీత తేమశాతం ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం ఆమె మిడ్జిల్ మండలం రాణీపేట గ్రామంలో పద్మనాభ కాటన్ ఇండస్ట్రీస్ సిసిఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి






కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సి సి ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు..పత్తిని ఓవర్ లోడ్ లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. మంచు కురుస్తున్నందున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు కలెక్టర్ వెంట తహశీల్దార్ పులి రాజు తదితరులు ఉన్నారు.

# ఆనంద్ నగర్ కాలనీవెల్ఫేర్ అసోసియేషన్ మనుగడలో ఉన్నది..

**దుష్ప్రచారంను నమ్మవద్దు..కార్యవర్గ సభ్యులు**




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** కొండాపూర్ డివిజన్ ఆనంద్ నగర్ కాలనీ కొండాపూర్, 8వ పోలీస్ బటాలియన్.

ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కొండాపూర్ శేరిలింగంపల్లి ఆనంద్ నగర్ కాలనీ కార్యవర్గ సభ్యుల కమిటీ పరిశీలించి, తర్వాత అభిప్రాయాలను స్వీకరించిన తరవాత తెలియజేస్తున్నాము ఆనంద్ నగర్ కాలనీ అసోసియేషన్ రద్దు కాలేదు అలాగేఅసోసియేషన్ యాక్టివేషన్ లో ఉన్నది. అలాగే కొందరు దుష్ప్రచారం చేస్తూ. అసోసియేషన్ మీద బురద జల్లాలని ప్రచారం చేస్తున్నారు. అసత్యపు బహిరంగ పత్రిక ప్రకటన విడుదల చేసి గందర గోళం సృష్టించేవారిని అసోసియేషన్ కమిటీ, కాలనీవాసులు కలసి సమావేశం ఏర్పాటు చేసి ఇటువంటి దుష్ప్రచారాలను ఎవరు నమ్మ వద్దు అని పత్రికా సమావేశం లో ఆనంద్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్య వర్గ సభ్యులు తెలిపారు.

# చికిత్స పొందుతు యాచకుడి మృతి

**మైలర్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.**



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** ఆకలి బాధతో కల్లు తిరిగి సోమ్మసిల్లీ పడిపోయాడు. ఓ యాచా కుడు అదిగమణించిన 108సిబ్బంది మైలర్ దేవ్ పల్లి పోలీసులకు సమాచారం ఇవకాడంతో మెరుగైన చికిత్సకోసం ఉస్మానియాకు తరలించారు. అక్టోబర్ 3న ఒక మగ వ్యక్తి అందజ వయసు 60-65సంవ త్సరాల వృద్ధుడు తిండ లేక నీరసించి కిందపడి పోయి నాడు అని అంబులెన్స్ వాళ్ళు తీసుకొని రాగా అట్టి వ్యక్తి ని వెంటనే చికిత్స నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు పంపగా అట్టి వ్యక్తి చికిత్స పొందుతూ నిన్న అనగా 2- రాత్రి నాడు చనిపోయినాడు. ఐతే ఇట్టి గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యం బాలేకపోవడం తో తోగాని మరణించి ఉండవచ్చు అని అనిపిస్తుంది.

ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

ఇట్టి గుర్తు తెలియని మగ వక్తి గురుంచి సమాచారం తెలిసినచో ఈ కింద నంబర్స్ ను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 8712568052, 9490617459.

# నెక్కొండ జీఎంపీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా కోరె యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా బోళ్ల భూపాల్ ఏకగ్రీవం**





**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** వరంగల్ జిల్లా, నెక్కొండ మండల గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) నూతన మండల కమిటీ ఎన్నిక మంగళవారం పూర్తయింది. ఈ ఎన్నికల్లో కోరె యాదగిరి అధ్యక్షుడిగా, బోళ్ల భూపాల్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెక్కొండ పట్టణ కేంద్రంలోని గెస్ట్ హౌస్ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాల గొల్ల కురుమలు సమావేశమై మొత్తం 21 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. జీఎంపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ఈ కమిటీ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. నూతన కమిటీలో గౌరవ సలహాదారుగా దవనబోయిన వీరభద్రం, గౌరవ అధ్యక్షులుగా బొమ్మనబోయిన రమేష్, ఉపాధ్యక్షులుగా దొంగల వేణు, సహాయ కార్యదర్శులుగా కాశపోయిన కుమార్, కన్నబోయిన వెంకన్న, కోశాధికారిగా కోల వెంకన్న, సోషల్ మీడియా కన్వీనర్‌గా దయ్యాల వెంకన్న, సలహాదారులుగా గద్దాల సతీష్, బోడగొండ కుమారస్వామి ఎన్నికయ్యారు. బొడ్డు రవి, బోళ్ల రమేష్, ఒర్రె ఆదిత్, బోళ్ల శివకుమార్, జక్కుల రాజు కమిటీ సభ్యులుగా ఉంటారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గొర్రెలు, మేకల పెంపకందార్ల సంక్షేమం, అలాగే సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# పి.డి.ఎస్.యు. 23వ మహాసభల సందర్బంగా విద్యార్థుల భారీ ర్యాలీ

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ప్రగతిశీల ఉద్యమాలను ఉధృతం చేద్దాం మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకుందాం అని పి డి యస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కే పృధ్వీ పిలుపునిచ్చారు. దేశానికి ప్రమాదకరంగా మారుతు న్న కుల, మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను బలోపేతం చేయాలని పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కే పృధ్వీ అన్నారు.మంగళవారం పి.డి.ఎస్.యు. 23వ జిల్లా మహాసభల సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించబడింది. బాలికల జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమైన ర్యాలీ జె.వి.ఆర్. డిగ్రీ కాలేజీ, ఎస్.బి.ఎస్. జూనియర్ కళాశాల మీదుగా రింగ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం జెండా ఆవిష్కరణను జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, విప్లవ జోహార్లు అర్పించారు. నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన జిల్లా మహాసభలకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ మాట్లాడుతూ "భూమి, భుక్తి, విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ, పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం కోసం పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివి అన్నారు .విప్లవకారులు




మరణించినప్పటికీ ప్రజా పోరాటాల్లో చిరస్థాయిగా జీవిస్తారు" అన్నారు.భారత పార్లమెంటరీ పాలనకు 78 సంవత్సరాలు గడిచినా ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందించడంలో విఫలమైందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తుల చెరలోకి నెట్టేస్తున్నాయి. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచింది కానీ పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో విఫలమైంది" అన్నారు.విద్యార్థి అమరవీరుల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం ఉద్యమించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేసారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్.యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న,







పోరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజర్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి గంట శ్రీనివాస్, మీడియా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, అమర్లపూడి శరత్ సందేశాలు ఇవ్వడం జరిగింది. పి.డి.ఎస్.యు. నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ఖమ్మం జిల్లా నాయకుడు శశి, ఫాషా, యశ్వంత్,అశోక్,శ్రీను, వెంకటేష్ సుశాంత్ హరి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## పాత గుట్ట రోడ్డు విస్తీర్ణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



యాదగిరిగుట్ట అక్షిత న్యూస్: ఈరోజు యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుట్ట రోడ్డు యొక్క విస్తీర్ణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదాద్రి భువనగిరి భాస్కర్ రావు పర్యవేక్షించడం జరిగింది. పాత గుట్ట రోడ్డు విస్తీర్ణ పనులను వేగవంతం చేయాలని మరియు అభివృద్ధి పనులను సోమవారం నుండి మొదలు పెట్టుటకు కాంట్రాక్టర్స్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం లింగస్వామి సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

## వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దు

### కమీషనర్ మోహన్



జగిత్యాల, అక్షిత ప్రతినిధి : మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ మెట్టుపల్లి మున్సిపల్ కార్యాలయం నందు చికెన్ సెంటర్ యాజమాన్యాలతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ చికెన్ సెంటర్ యాజమాన్లతో చికెన్ వేస్టును చికెన్ వేస్ట్ కలెక్షన్ చేసే బండికి అందజేయమని సూచించడం జరిగింది. చికెన్ వెస్ట్ బహిరంగ ప్రదేశాల్లో వేయడం వలన కుక్కలు ఎక్కువ పెరగడం జరుగుతుంది. కావున పట్టణ ప్రజల ఆరోగ్యం దృశ్య చికెన్ వేస్ట్ లను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చికెన్ వేస్ట్ కలెక్షన్ చేసుకునే బండికి ఇవ్వాలని సూచించడం జరిగింది మరియు బహిరంగ ప్రదేశాల్లో వేస్ట్ వేస్తే జరిమానా వేస్తామని తెలపడం జరిగింది. మరి ప్రతి ఒక్క చికెన్ సెంటర్ యాజమాన్యాలో తమ షాప్ కి లైసెన్స్ తీసుకోమని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ముజీబ్ పాల్గొన్నారు.

## మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎంపీడీవో



వలిగొండ/అక్షిత న్యూస్: వేములకొండ మత్స్యగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి సల్వాద్రి మోహన్ బాబు ఎంపీడీవోని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి పులిగిల్ల గ్రామపంచాయతీ కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, అక్షిత ప్రతినిధి : జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం, కానాయిపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన రిజిస్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు.

అదేవి ధంగా కలెక్టర్ స్వయంగా తేమశాతాన్ని పరిశీలిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే సీరియల్ నెంబర్ల వారీగా ఎంత దాన్యం తెచ్చారు, ధాన్యం తేమ తెచ్చిన రోజు ఎంత ఉంది అనే వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని తెలి పారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కేటాయించిన మిల్లుకు ధాన్యాన్ని వెంటనే లోడ్ చేసి పంపించేయాలని సూచించారు. ఇక వరి కొనుగో లు కేంద్రాల నిర్వాహకులకు సన్న రకం వరి ధాన్యాన్ని దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారు మాత్రమే కొనుగోళ్ళ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు.

**రైతు నేస్తం కార్యక్రమం**

సాగు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలకు ఏర్పడే తెగుళ్ల నుంచి ఎలా కాపాడుకోవాలి అనే అంశంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల యం నుంచి నిపుణులు మెలకువలు తెలియ జేయగా రైతులు వీక్షించారు. డి సి ఓ రాణి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సూర్యాపేట - జనగామ 365 బి పై రోడ్డు ప్రమాద స్థలాలు,బ్లాక్ స్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు.**

**ప్రమాదాల నివారణకు గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం.**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.**





తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి: జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుని ముందుకు వెళుతుందని దీనిలో భాగంగా ఈరోజు నాగారం సర్కిల్ పరిధి సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రోడ్డు ప్రమాద స్థలాలను మరియు బ్లాక్ స్పాట్స్ తిరుమలగిరి ఎక్స్ రోడ్డు, తొండ గ్రామం, జిబి తండ స్టేజి, ఫాతిమా స్కూల్, ఫనిగిరి, డి కొత్తపల్లి, అడివెంల ఎక్స్ రోడ్, తిమ్మాపురం, అర్వపల్లి జంక్షన్ లను డిఎస్పి ప్రసన్నకుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు రోడ్డు అథారిటీ సిబ్బందితో కలిసి ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోడ్డు భద్రత కమిటీలకు పలు సూచనలు సలహాలు అందించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి క్షేత్రస్థాయిలో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలు పోకుండా ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లాలని అందుకోసం ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ముఖ్యమైన కూడళ్ళు, రోడ్డు క్రాసింగ్ లు, గ్రామాల వద్ద, మూల మలుపుల వద్ద ఎక్కువ మొత్తంలో లైటింగ్ పెంచాలని స్పీడు నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో ప్రమాదాలకు గల కారణాలను నివృత్తి చేసుకొని లోపాలను సవరించడం చెట్ల పొదలు తొలగించడం, లైటింగ్స్, బారికెట్స్ ఏర్పాటు చేయడం, డైవర్షన్ గుర్తులు, రోడ్డు నిబంధనల సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడం లాంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తప్పుడు మార్గంలో వాహనాలను నడపవద్దని కోరారు. అజాగ్రత్త అధిక వేగం కారణంగానే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని కోరారు. వ్యవసాయ సంబంధ పనులకు వెళ్లే రైతులు తప్పుడు మార్గంలో వెళ్ళవద్దు అని సూచించారు. ప్రయాణ సమయంలో మనం తీసుకున్న జాగ్రత్తలు ప్రాణాలు కాపాడుతాయని అశ్రద్ధగా ఉంటే రోడ్డు ప్రమాదాలను బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్పి ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, తిరుమలగిరి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుమలగిరి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, నేషనల్ హైవే ప్రాజెక్టు మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

# అన్ని జిన్నింగ్ మిల్లులతో
# పత్తి కొనుగోళ్లు చేయాలి

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను**




**నారాయణపేట,అక్షిత ప్రతినిధి :** నారాయణ పేట జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సూచించారు.తెలంగాణ కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం ఈ నెల 6 మార్కెట్ యార్డులలో మిల్లులు ,ప్రైవేట్ కొనుగోళ్లను మూసివేయాలని పిలుపు నిచ్చిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో నారాయణ పేట జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 7 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, వాటిలో ఇప్పటివరకు 5 మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నా యని,పత్తి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మిగతా 2 మిల్లులలో కూడా కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సీసీఐ సంస్థ ప్రతినిధులను కోరారు.దీనిపై స్పందించిన సీసీఐ జిల్లా ప్రతినిధులు తమ ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తామని, తప్పనిసరిగా మిగతా రెండు మిల్లులలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి వస్తుందని,కపాస్ కిసాన్ యాప్ లో కూడా మొన్నటి వరకు 12 క్వింటాళ్ల లెక్కనే చూపించిందని,కానీ తాజాగా 12 క్వింటాళ్ల కు బదులు కేవలం 7 క్వింటాళ్ల లెక్క చూపుతోందని ఇది అటు రైతులకు,ఇటు పత్తి రైతులకు సమస్య గా మారిందని మిల్లర్లు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ పద్ధతి ని కూడా ఎత్తివేయాలని మిల్లర్లు కోరారు. స్పందిం చిన రెవెన్యూ కలెక్టర్ అది కేంద్రం పరిధి లోని వ్యవహారమని ఏమీ చేయలేమని,కానీ ఈ సీజన్ లో కపాస్ కిసాన్ మొబైల్ యాప్,స్లాట్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పిస్తే, వచ్చే సీజన్ లో రైతులకు స్లాట్ బుకింగ్ ఇంకా సులువు అవుతుందన్నారు. రైతులు మంచి నాణ్యత గల పత్తిని ఆరబెట్టుకొని 8% నుండి 12 తేమ శాతం ఉండేలా సి. సి. ఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సిపిఓ యోగానంద్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని బాలామణి, అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ రెడ్డి,ఎస్.ఐ. గాయత్రి, సీసీఐ ప్రతినిధులు అనూప్ మిశ్రా,శ్రీనివాస్ రావు, మార్కెట్ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్ లక్ష్మణ్,మిల్లర్లు శ్రీనివాస్, పవన్ లాహెూటి, తమన్న,రాహుల్ జై,ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

**ఎస్పీ డాక్టర్ వినీత్**






**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నేడు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు, దర్యాప్తు నాణ్యత, నేరాల నియంత్రణపై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలి అని ఎస్పి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని,పోలీస్ అధికారులంతా బాధ్యతగా పని చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తిం చాలని తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమర వాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు,అవి నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని సూచించారు.దొంగతనాల కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి లాంగ్ పెండింగ్ కేసులలోని నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయా లని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పరిధిలో మండల కేంద్రాల్లో ట్రాఫిక్ పోలీసులను నియమించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను రాష్ గా నడుపుతూ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు.

విలేజ్ పోలీసు అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ సామాజిక అంశాల పై అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లా పోలీస్ వ్యవస్థ పటిష్టతపై దృష్టి సారించాలనీ, ప్రతి అధికారి తాను బాధ్యత వహిస్తున్న ప్రాంతంలో నేరాలు జరగకుండా కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్,సీఐలు శివశంకర్,రామ్ లాల్, రాజేందర్ రెడ్డి,సైదులు ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాముడు,ఎస్ ఎం నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి,అశోక్ బాబు, రాజు, విజయ్ కుమార్, బాలరాజు, రమేష్,రాము, రాజశేఖర్, రమేష్, పురుషోత్తం,నరేష్,సునీత, సురేష్,విజయ్ భాస్కర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

**జెడిఎహెచ్ డాక్టర్ రమేష్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండల పరిధిలోని దొండవారిగూడెం కొత్తగూడెం గ్రామాలలో ఆవులు, గేదెలకు సుమారు 881 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మంగళవారం టీకాల కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ జివి.రమేష్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు మండల పరిధిలోని మిర్యాలగూడ పట్టణం, చింతపల్లి, ఆలగడప, అవంతిపురం, బాదలపురం, సుబ్బారెడ్డిగూడెం, తుంగపాడు, వెంకటాద్రిపాలెం, జప్తివీరప్ప గూడెం, చిల్లాపురం, ఉట్లపల్లి, యాద్గారుపల్లి, గ్రామాలలో గల 9,538 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పూర్తయిందని. కార్యక్రమం ఈ నెల 15 వరకు చేయడం జరుగుతుందన్నారు. పశుపోషకులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గరమాదేవి తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ జూలకంటి వెంకటరెడ్డి, డాక్టర్ బి.శంకర్రావు, డాక్టర్ సిహెచ్.జ్ఞానేశ్వర్ ప్రసాద్, జెవిఓ కృష్ణ, ఎల్ఎస్ఎలు నాగరాజుయాదవ్, నాగేందర్, రమ్య, శ్రీకాంత్, విఏ అజ్గర్, ఓయస్ లు, గోపాలమిత్రలు, మైత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సేవ పాఠశాలకు ఆదర్శం

**పరిశుభ్రమైన త్రాగునీరు విద్యార్థులకు ఆరోగ్య రక్షణ**

**పిల్లల శారీరక మానసిక అభివృద్ధికి పరిశుభ్రమైన నీరు**

**మండల విద్యాధికారి వాసం ప్రభాకర్**



**నాగారం అక్షిత న్యూస్ :-** మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో మంగళవారం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం చేసిన మండల విద్యా అధికారి వాసం ప్రభాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినరల్ వాటర్ విద్యార్థుల ఆరోగ్యానికి సురక్షితమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దిశగా కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం గర్వించదగ్గ గత విషయమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం సంరక్షణ కోసం పరిశుభ్రమైన త్రాగునీరు అందించడం పాఠశాల అభివృద్ధిలో ఒక మంచి కీలక అంశమని అన్నారు ఈ ప్రయత్నం ఇతర పాఠశాలలకు కూడా ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బలుగూరి చంద్రబాబు మాట్లాడుతూ పిల్లల శారీరక మరియు మానసిక అభివృద్ధికి పరిశుభ్రమైన నీరు, శుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని తెలిపారు. ఈ మినరల్ ప్లాంట్ ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా చదువులో మరింత కేంద్రీకృతం కావచ్చని అన్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సిఈఓ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కల్పించాలని లక్ష్యంతో ఫౌండేషన్ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, టెక్నీషియన్ నాగరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## ఎస్సీ, ఎస్టీ వర్గాల దాడులపై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ

# చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్

వనపర్తి, అక్షిత ప్రతినిధి : ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులు జరిగితే వారికి సకాలంలో న్యాయం జరిగేలా, పరిహారం అందేలా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డిఎస్పి ఉమా మహేశ్వర రావు తో కలిసి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల చివరి వారంలో మండలాల్లో నిర్వహించే 'సివిల్





రైట్స్ దినం' ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొనాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు సంబంధించిన పిల్లలు విద్యకు దూరం కాకుండా నిరంతర విద్యను కొనసాగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అంటరానితనం, దాడులు జరిగితే వారికి సకాలంలో న్యాయం జరిగేలా, పరిహారం అందేలా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే ఎస్సీ, ఎస్టీలు ప్రజావాణిలో కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సభ్యులకు సూచించారు. ఎస్సీ ఎస్టీలపై ఎవరైనా అంటరానితనం ప్రదర్శించడం, లేదా దాడులు చేయడం చేస్తే పోలీస్ స్టేషన్లో తప్పని సరిగా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీల హక్కుల గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు భోజరాజు, వీరప్ప, విశ్వం బాబు, వెంకటేష్, వెంకటేష్ గౌడ్, ఖమర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కారు పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించాలి..

### రవియాదవ్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నేత..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి యువ నేత, రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్‌నగర్ ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి పాద యాత్రను సమర్థవంతంగా నిర్వహించారు.ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలకు కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం రవి యాదవ్ తన శ్రేణులతో కలసి ఉత్సాహంగా ప్రచారం చేపట్టారు.ప్రజల నుంచి ఈ ప్రచారానికి విశేష స్పందన లభించింది. సుల్తాన్‌నగర్ వీధులు కారు గుర్తుకు ఓటు అభివృద్ధికి ఓటు అంటూ నినాదాలతో మార్మోగాయి.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజు, అలీ, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, ఫిరోజ్ ఇతరులు పాల్గొన్నారు.

## ఫిరాయింపు నాయకులకు డిప్యూటీ సి.యం. భట్టిని విమర్శించే కనీస నైతిక అర్హతలేదు



సత్తుపల్లి, అక్షిత న్యూస్: సి.పి.ఎం. నాయకుడు సామినేని రామారావు హత్యోదంతంపై బి. ఆర్.ఎస్ నాయకులు సండ్ర వెంకట వీరయ్య, లింగాల కమల్ రాజ్ లు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న పసలేని, పనికి రాని, నిరాధార ఆరోపణలను కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మ రెడ్డి, సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకుడు చీళ్ళ నాగేశ్వరరావులు ఒక పత్రికా ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.అసలు హత్యారాజకీయాలకు పెట్టిన పేరే సి.పి.ఎం. పార్టీ అని, దానిలో పని చేసిన ఫిరాయింపు నాయకులే సండ్ర, లింగాల కమల్ రాజ్ లని, వీరికి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను విమర్శించే కనీస నైతిక అర్హత లేనేలేదని, కేసు విచారణలో వుండగా రాజకీయ విమర్శలతో ప్రక్కదారి పట్టించొద్దని, తగిన ఆధారాలుంటే పోలీస్ శాఖ ముందుంచి, విచారణకు సహకరించితే మంచిదని వారు సలహా ఇచ్చారు.

## బ్యాగుల్లో సన్న బియ్యం ప్రజల్లో ఆనందం



నారాయణపేట, అక్షిత ప్రతినిధి : నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని రేషన్ డీలర్ షాపుల్లో ప్రజలకు సన్న బియ్యం ప్రజా ప్రభుత్వం పేరుతో సన్న బియ్యం తీసుకెళ్లే ప్రజలకు ఈరోజు గ్రామంలో నీ రేషన్ డీలర్ షాపుల్లో బ్యాగుల పంపిణీ చేశారు కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మి,మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాస్,మాజీ సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ల రాజు ప్రభంజన్, సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు రేషన్ డీలర్ షాపుల్లో ఇంటికి ఒక రేషన్ కార్డు చొప్పున,ప్రతి లబ్ధిదారునికి బ్యాగులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ప్రజలు కూడా ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని ఇంటికి తీసుకెళ్లాలని పక్కదారి పట్టించే విధంగా ఉండొద్దని ప్రజలకు వారు సూచించారు, క్రమంలో రేషన్ డీలర్ సుధాకర్,సిపిఎం పార్టీ నాయకులు దస్తప్ప,మాజీ వార్డు మెంబర్ చెవుల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళలు నైపుణ్య శిక్షణతో వ్యాపారవేత్తలుగా ఎదగాలి

### : సీడీపీవో మధురిమ

### నర్సంపేటలో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం 'ప్రతిభ', 'ఎఫ్ఎంఎం' సంస్థల సంయుక్త సహకారం




నర్సంపేట అక్షిత ప్రతినిధి: సమాజంలో ప్రతి మహిళా కుటుంబ ఆర్థికాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని, అందుకోసం నైపుణ్య శిక్షణల ద్వారా వ్యాపార మార్గాలను ఎంచుకోవాలని నర్సంపేట చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారి (సీడీపీవో) కే. మధురిమ పిలుపునిచ్చారు. ఈ దిశగా మహిళలకు చేయూతనివ్వడం తమ లక్ష్యమని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ తెలిపారు. మంగళవారం ప్రతిభ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో నర్సంపేటలో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కే. మధురిమ మాట్లాడుతూ, మహిళలు నైపుణ్య శిక్షణ పొందిన వెంటనే, ఆర్థిక ప్రగతిని సాధించడానికి స్వయం ఉపాధి లేదా వ్యాపార మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. నైపుణ్యం పొందిన వారు ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న అనేక పథకాలను సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాలను విస్తరించాలని కోరారు.ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ, నిరుపేద, ఆదరణ లేని మహిళలకు ఉచిత నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం మరియు కుటుంబ సమగ్ర అభివృద్ధికి తోడ్పడడం తమ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీడీపీవో మధురిమ మరియు ఇతర బాధ్యుల ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ బి. వెంకటేష్, స్వయంకృషి ఎన్జీవో ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ట్రైనర్ శ్వేత, అంగన్వాడి టీచర్ గౌర్రె రాధ తదితరులతో పాటు సుమారు 30 మంది మహిళలు పాల్గొన్నారు.

## సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు

### మాజీ ఎంపీ నామ

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం/అక్షిత బ్యూరో : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వెంగళరావు డివిజన్ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలిసి బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందరికీ ఆత్మీయుడిగా మెలుగుతూ సేవలందించిన మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మ విజయాన్ని ఆకాంక్షిస్తూ వెంగళరావు డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు.సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు అని నామ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా వెంగళరావు డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు కార్యాలయంలో మాజీ ఎంపీ నామ ఎంఎల్సీ తాతా మధుసూదన్ ఎమ్మెల్యే డా. సంజయ్ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఉప ఎన్నికల ప్రచార వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతు కూడగడుతూ పలువురు ప్రముఖులను కలిశారు. గోపీనాథ్ ప్రజల మధ్య కలిసిపోయి పనిచేసిన నాయకుడని ఆయన సేవా విలువలను సునీతమ్మ ముందుకు తీసుకెళ్తున్నందుకు ప్రజలు ఆశీర్వాదాలు అందించాలని నామ కోరారు.బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందేలా నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఈ ఉప ఎన్నికలో ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉందని సునీతమ్మ గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నేతలు తాళ్లూరి జీవన్ కుమార్ బెల్లం వేణుగోపాల్ వెంగళరావు డివిజన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కేతినేని రామారావు మంచిరెడ్డి బంటి స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు